بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ     نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ     وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 02.10.2015 (Telugu)

**విశ్వాసము ఒక మొక్క. అది ఆచరణతో పెరుగును. కనుక విశ్వాస పరిపూర్ణతకు ఆచరణ అత్యవసరము. విశ్వాసము వెంట ఆచరణలు లేనిచో మొక్కలు ఎండిపోవును. అవి నిరర్థకమై నిష్ఫలమైపోవును. విశ్వాసి ఆచరణతో పాటు పశ్చత్తాపము వైపు కూడ దృష్టి సారించవలెను. అనగా ప్రతి కష్టము, పరీక్ష సమయమున అల్లాహ్ తఆలా ఆస్థానములో సాష్టాంగమై తమ లోపములను అంగీకరించి, అనంతరం సత్కర్మలతో తన నవరణ పరంపరను కొనసాగించవలెను. సహనము, దుఆ, తన కర్మలతో అల్లాహ్ తఆలా అనుగ్రహమును ఆకర్షించు వారగుము. కష్టములలో పడినప్పడు, ఆపదలు ఎదురైనప్పడు** إِنَّا لِلّٰهِ وَإِنَّا إِلَيْهِ رَاجِعُونَ **పలుకువారిలో చేరుము.**

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 02.10.2015 తేదీన మస్జిద్ బైతుల్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అల్‌బఖరహ్ అధ్యాయములోని 156, 157 సూక్తులను పఠించిరి.

وَلَنَبْلُوَنَّكُم بِشَيْءٍ مِّنَ الْخَوْفِ وَالْجُوعِ وَنَقْصٍ مِّنَ الْأَمْوَالِ وَالْأَنفُسِ وَالثَّمَرَاتِ
وَبَشِّرِ الصَّابِرِينَ ۔ الَّذِينَ إِذَا أَصَابَتْهُم مُّصِيبَةٌ قَالُوا إِنَّا لِلّٰهِ وَإِنَّا إِلَيْهِ رَاجِعُونَ ۔

అనువాదము: మీకు భయము గొలిపి, మిమ్ము ఆకలికి అదలించి, ధనహీనతను కల్పించి, ప్రాణ ప్రియులను ఎడబాపి, పక్వఫలములు లేకుండ చేసి మేము మిమ్ములను తప్పక పరీక్షింతుము. శాంత చిత్తులకు ఈ శుభసందేశము నందించుము. వారికి విపత్కరమైన పరిస్థితి ఏర్పడినప్పుడు వారు “మేము నిశ్చయముగా అల్లాహ్ వారలమే. మేము నిశ్చయముగా అతని వైపునకే తిరిగిపోవువారము” అని అందురు.

కష్టములు, ఆపదలు లేదా ఏదైనా నష్టము ఎదురైనప్పుడు చూపించు విశ్వాసుల ప్రత్యేకతలు ఈ సూక్తులలో ప్రస్తావించబడెను. విశ్వాసులు ఒక్కో సారి వ్యక్తిగతంగా నష్టము ఎదుర్కొనవలసి వచ్చును, మరో సారి జాతిపరంగా నష్టము కలుగును. కాని నిజమైన విశ్వాసి ప్రతి నష్టము నుండి అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుచూ సఫలమైపోవును, అతను సఫలము కావలెను కూడ. వివిధ రచనలలో, వివిధ ఉపదేశములలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశమును వివరణతో తెలిపిరి. విభిన్న కోణములతో ఈ అంశమును ప్రస్తావించిరి. ఈ సూక్తుల విశ్లేషణలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెలిపిరి. ఆపదలను చెడుగా భావించకూడదు, ఎందుకనగా విశ్వాసి ఆపదలను చెడుగా భావించడు. ఇదే బాధ ప్రవక్తలకు వచ్చినప్పుడు వారికి బహుమాన శుభవార్త నందించును.

ఇదే బాధ దుష్టులకు ఎదురైనప్పుడు వారిని నాశనం చేయును. ఆపద సమయములో إِنَّا لِلّٰهِ وَإِنَّا إِلَيْهِ رَاجِعُونَ చదువవలెను. అనగా బాధల సమయములలో అల్లాహ్ తఆలా ప్రీతిని యాచించవలెను. విశ్వాసుని జీవితము రెండు భాగాలుగా యుండును. విశ్వాసి చేయు సత్కర్మలకు ఫలితము లభించును. కాని సహనము ఎటువంటిదనగా దాని ఫలితము అంతులేనిది, గణించలేనిది. (సత్కార్యమునకు ఫలితము గలదు, కాని సహనమునకు ఎంతో పుణ్యము గలదు). వీరే సహనశీలురు, వీరే అల్లాహ్ తఆలాను అర్థము చేసుకొన్నవారని అల్లాహ్ తఆలా నుడివెను. సహన భావమును అర్థము చేసుకొన్నవారి జీవితములను అల్లాహ్ తఆలా రెండు భాగాలుగా విభజించును. అతను చెప్పినట్లు اُدْعُوْنِيْٓ اَسْتَجِبْ لَكُمْ అతడు విశ్వాసుని దుఆను ఆమోదించును. ఒక్కోసారి అతడు విశ్వాసునితో తన మాటను ఒప్పించును. అతడిట్లనెను. وَلَنَبْلُوَنَّكُمْ بِشَيْءٍ مِّنَ الْخَوْفِ ఒకే వైపు ప్రయత్నించక పోవడమే విశ్వాసమని అర్థము చేసుకోవలెను.

ఆపద సమయములో విశ్వాసుడు దుఃఖించకూడదు, ఎందుకనగా అతడు సందేశహరుని కంటే గొప్ప కాదు. వాస్తవమేమనగా ఆపద సమయములో ప్రేమానురాగ చెలిమ జారీ అగును. వేలాది రకముల ఆనందము కలుగనిదే విశ్వాసునిపై ఆపద పడదు. పాపముల వలన దేవుని ప్రియులకు ఇబ్బందులు రావు. విశ్వాసుని నైపుణ్యములు ఆపదలలోనే ప్రత్యక్షమగును. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బాధల, సహాయ సమయములలో వారి ప్రవర్తనలు ఎలా ప్రత్యక్షమైనవో గమనించగలరు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఆపదలు కలుగనిచో వారి ప్రవర్తనల గురించి మనమిప్పుడు ఏమి చెప్పేవారము. నిస్సందేహముగా విశ్వాసుని బాధలను ఇతరులు బాధలనే భావింతురు. కాని విశ్వాసుడు వాటిని బాధలుగా భావించడు. మానవుడు తన నిజమైన పశ్చాత్తాపముపై స్థిరముగా యుండుట అనివార్యము. పశ్చాత్తాపముతో అతనికి ఒక నూతన జీవితము లభించునని భావించవలెను. పశ్చాత్తాప ఫలములను పొందుటకు ఆచరణతో పశ్చాత్తాపమును పూర్తి చేయుము. విశ్వాసము ఒక మొక్క. అది ఆచరణతో పెరుగును. కనుక విశ్వాస పరిపూర్ణతకు ఆచరణ అత్యవసరము. విశ్వాసము వెంట ఆచరణలు లేనిచో మొక్కలు ఎండిపోవును. అవి నిరర్థకమై నిష్ఫలమైపోవును.

మరల వారిట్లనిరి. మీరు విశ్వాసుని స్థితిలో పరీక్షను చెడుగా భావించకుము. సంపూర్ణ విశ్వాసుడు కాని వ్యక్తే చెడుగా భావించును. పవిత్ర ఖుర్ఆన్ ఇట్లనెను. మిమ్ము ఆకలికి అడలించి, ధనహీనతను కల్పించి, ప్రాణ ప్రియులను ఎడబాపి, పక్వఫలములు లేకుండ చేసి మేము మిమ్ములను తప్పక పరీక్షింతుము. ఇటువంటి సమయములలో సహనము వహించి, కృతజ్ఞత భావముతో యున్నవారికి అల్లాహ్ తఆలా కరుణ ద్వారములు విశాలమగునని, ఇటువంటి సమయములలో إِنَّا لِلّٰهِ وَإِنَّا إِلَيْهِ رَاجِعُونَ చదువువారిపై అల్లాహ్ శుభములు పడునని వారికి శుభసందేశము నందించుము. మేము, మా గురించి గల విషయములన్నియు దేవునివే. తుదకు వారు దేవుని వైపే తిరిగిపోవుదురు. ఎటువంటి నష్టము వారిని బాధించదు. వారు దైవ ప్రసన్నత స్థానములో జీవింతురు. ఇటువంటి సహనము వహింతురు. సహనశీలురకు దేవుడు అనంత ప్రతిఫలము విధించియున్నాడు. ఇంకా వారిట్లనిరి. మా దుఆలను అల్లాహ్ తఆలా ఆమోదించడం లేదని కొందరు దేవున్ని ఆరోపింతురు లేదా దైవ మిత్రుల దుఆలు ఆమోదించబడలేదని నిందింతురు. వాస్తవానికి ఆ అమాయకులకు ఈ దైవ చట్టము తెలియనే తెలియదు. ఏ వ్యక్తికి అల్లాహ్ తఆలాతో ఇటువంటి సమస్య ఏర్పడునో అతడికే ఈ చట్టము తెలియును. అంగీకరించు, ఒప్పించు రెండు ఉదాహరణములను దేవుడు ప్రవేశపెట్టెను. వీటిని నమ్ముటయే విశ్వాసము. ఒకటే కోణముపై మీరు దృష్టి సారించకూడదు. మీరు దేవున్ని వ్యతిరేకించి అతను విధించిన చట్టమును భంగపరచుటకు ప్రయత్నించకుము. మానవుడు ప్రగతి చెందుటకు రెండే మార్గములు గలవు. ఒకటి శాసనపరమైన ఆజ్ఞలు అనగా ప్రార్థన, ఉపవాసము,

దానము, హజ్ మొ॥ వాటిని అల్లాహ్ తఆలా ఆదేశము ప్రకారము సవ్యముగా అవలంభించును. కాని ఈ విషయములు మానవుని చేతిలో యున్నందున కొన్ని సార్లు అలసత్వము, సోమరితనమును ప్రదర్శించును. కొన్ని సార్లు సౌలభ్యము, సౌకర్యమును ఏర్పరచుకొనును. అందుకే మానవుని పరిపూర్ణత కొరకు అల్లాహ్ తఆలా మరో మార్గమును విధించెను. అందుకే అతడిట్లనెను. మిమ్ము ఆకలికి అడలించి, ధనహీనతను కల్పించి, ప్రాణ ప్రియులను ఎడబాపి, పక్వఫలములు లేకుండ చేసి మేము మిమ్ములను తప్పక పరీక్షింతుము. ఇటువంటి సమయములలో సహనము వహించి, కృతజ్ఞత భావముతో యున్నవారికి అల్లాహ్ తఆలా కరుణ ద్వారములు విశాలమగునని, ఇటువంటి సమయములలో إِنَّا لِلّٰهِ وَإِنَّا إِلَيْهِ رَاجِعُونَ చదువువారిపై అల్లాహ్ శుభములు పడునని వారికి శుభసందేశము నందించుము. ఎందుకు అల్లాహ్ తఆలా మమ్ములను పెద్ద పెద్ద ఆపదలకు గురి చేయునని ఎన్నడు మన హృదయములలో ఆలోచన రాకూడదను ఈ విషయమును సదా గుర్తుంచుకొనుము. అల్లాహ్ తఆలా మీ వెంట యున్నచో మీకెందుకు నష్టము కలుగుచున్నదని ఎవరైనా ఎగతాళి చేసినను మనము ఆందోళన చెందకూడదు.

ఈ పంక్తులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిన పలు ముఖ్య విషయములను నేను మరల మీకు తెలిపెదను. మీరు సదా గుర్తుంచుకొనుము. బాధలు, కష్టములు ప్రవక్తలపై, అల్లాహ్ తఆలా ప్రియులపై శిక్షించుటకు పడవు. ఇదే విధముగా సందేశహరుల నిజమైన బోధనను అనుసరించు పక్షములపై కూడ పడును. వారిని ఏదేని కఠినతరమైన బాధలో పడవేయుటకు కాక బహుమానముల శుభవార్త నందించును. ఇటువంటి కష్టములు ప్రవక్తల, వారి పక్షముల వ్యతిరేకులకు ఎదురైనప్పుడు, దుష్టులపై పడినప్పుడు వారి పట్ల వినాశముగా మారును, వారిని నాశనము చేయును. కష్టములపై సహనము వహించినవారు అల్లాహ్ తఆలా అనన్య ప్రతిఫలము, పుణ్యమునకు వారసులగుదురు.

కనుక సహన భావమును ఒక విశ్వాసి అర్థము చేసుకోవలెను. సహనము అనగా ఏదేని నష్టముపై విచారము వ్యక్త పరచకపోవడం కాదు. దీని భావమేమనగా ఏ నష్టము, ఏ బాధను తనను స్పృహ లేని విధముగా, ఆలోచనరహితముగా చేయునంత పైచేయి సాధించనివ్వకూడదు. తమ ఆచరణ శక్తులను వినియోగించకుండా నిరాశకు గురై కూర్చొనకూడదు. నిస్సంకోచముగా ఏదేని నష్టముపై కొంత మేరకు విచారము వ్యక్తపరచవచ్చును. దీనితో పాటే ఒక నూతనతోజ్జేముతో భవిష్యత్తు దశలను అధిగమించుటకు గతము కంటే అధికముగా ప్రయత్నించవలసన, ఆచరించవలసిన అవసరమున్నది. సహనము వహించువారికే దుఆ వాస్తవము తెలియునను విషయము గుర్తుంచుకోవలెను. ఒక్కో సారి దుఆ వెంటనే ఆమోదించబడును, ఒక్కో సారి ఏదేని వివేకము వలన దుఆ ఆమోదించడు. కాని ప్రతి స్థితిలో అల్లాహ్ తఆలా ప్రీతిని కోరవలెను, అల్లాహ్ తఆలా ఏదేని చర్యపై ఫిర్యాదు చేయకూడదు. ఇదే నిజమైన సహనము. సహనము ఈ స్థితిలో యున్నచో అల్లాహ్ తఆలా తన దాసులను మరింత అనుగ్రహించును, బహుకరించును. అల్లాహ్ తఆలా నిజమైన దాసులు కష్టముల కాలములో కూడ ఆనందమును భావింతురు. ఎందుకనగా ఈ కష్టముల వెనుక అల్లాహ్ తఆలా అనన్య బహుమానములు, శుభములు వచ్చుచున్నాయని వారికి కనిపించును. విశ్వాసికి ఆపదలు, కష్టములు వారి పాపముల వలన కలుగవు. అల్లాహ్ తఆలా దాసులు ప్రతి స్థితిలో అల్లాహ్ తఆలా ప్రీతినే ఇష్టపడుదురని ప్రపంచమునకు తెలియుటకు అల్లాహ్ తఆలా తరపున ఒక పరీక్షగా ఏర్పడును. ప్రపంచములో అందరికంటే ఎక్కువ ప్రియమైన వ్యక్తి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం. కాని వారికి కూడ అనేక వ్యక్తిగత కష్టములు ఎదురైనవి. జాతి పరమైన కష్టములు కూడ ఎదురైనవి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కలిగినన్ని కష్టములు ఎవరికి కలుగలేదు. కాని ప్రతి కష్టమున వారి సహనము, దైవ ప్రీతిపై రాజీ పడ్డ ఉదాహరణ ప్రపంచములో మరెక్కడా కనిపించదు. ఈ గొప్ప ప్రవర్తనే ముస్లిములందరికి ఆదర్శము.

నిజమైన పశ్చత్తాపము వైపు మన దృష్టి సారించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మీరు సఫలముల, పరీక్షల నుండి విజయవంతముగా బయటపడుటకు ఇది కూడ తప్పనిసరి. ఆచరణతో పాటు పశ్చత్తాపము వైపు దృష్టి సారించుట ఒక విశ్వాసుని విధి. అనగా ప్రతి కష్టము, పరీక్ష సమయమున అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లి తమ బలహీనతలను అంగీకరించి, సత్కర్మలతో తన సంస్కరణను కొనసాగించవలెను. ఒక తోటమాలి ఒక మొక్క నాటి, దానికి నీరందించును, దానిని పోషించును, దానిని తీర్చిదిద్దును. ఇదే విధముగా విశ్వాసులు కూడ విశ్వాస మొక్కకు సత్కర్మల నీరందించవలెను. ఇలా చేసినచో ఇదే ఒక విశ్వాసి విజయమునకు కారణమగును. ప్రజల మాటలతో ఇబ్బంది పడాల్సిన అవసరము లేదు. దైవ మిత్రుల ఫలానా, ఫలానా దుఆ ఆమోదించబడలేదని వారిని కూడ ప్రజలు నిందించుచు వచ్చిరి. ఇలా నిందించువారికి దైవ చట్టము తెలియనే తెలియదు. అల్లాహ్ తఆలా ఒక్కో సారి అంగీకరించును, ఒక్కో సారి ఒప్పించునను దైవ చట్టము విశ్వాసికి తెలుసు. ఈ చట్టమును భంగపరచువారిగా మీరు కాకూడదని వారు మనకు ఉపదేశించిరి. కష్టములు, బాధలు విశ్వాసికి ఎల్లప్పుడు యుండవు. వచ్చి పోవుచుండును. కనుక సహనము, దుఆ, తమ ఆచరణతో అల్లాహ్ తఆలా శుభమును ఆకర్షించువారగుము. కష్టములలో పడినప్పుడు, ఆపదలు ఎదురైనప్పుడు إِنَّا لِلّٰهِ وَإِنَّا إِلَيْهِ رَاجِعُونَ పలుకువారిలో చేరుము.

కొద్ది రోజుల క్రితం మస్జిద్ బైతుల్ ఫుతూహ్‌తో కలిసియున్న రెండు హాల్లలో అగ్ని వలన పెద్ద నష్టము కలిగినది. అది చాలా భయంకరమైన అగ్ని. దీని గురించి వివిధ టి.వి. చానల్లు, ఇతర మీడియా వార్తలు ఇవ్వగా అసూయలో ముందున్న వారు కొందరు చాలా సంతోషము వ్యక్తపరచిరి. అంతేకాక రెండు హాల్లు ఎందుకు దగ్ధమైనవి, మస్జిద్ ఎందుకు దగ్ధము కాలేదని విచారము వ్యక్తపరచిరి. నేటి ముస్లిముల పరిస్థితి ఇది. కాని అందరు ఇలా లేరు. కొన్ని ప్రాంతముల నుండి ముస్లిములు సానుభూతి కూడ తెలిపిరి. ఈ సంఘటన వలన ప్రపంచములో పెద్ద ఎత్తున జమాఅత్ పరిచయము వ్యాపించినది. మాకు విచారమైనందున, మేము సహనము కూడ వహించితిమి. ఇన్నాలిల్లాహ్ కూడ చదివితిమి. కాని అల్లాహ్ తఆలా ఈ నష్టము, పరీక్షలో కూడ ప్రజలను జమాఅత్ పక్షమున నిలిపి నేను వీరి వెంట యున్నానని ప్రపంచానికి చాటి చెప్పెను. అగ్నికి గల కారణమేమిటో పోలీసులకు ఇంకా స్పష్టముగా ఇప్పటికి తెలియలేదు. ఏ కారణమైనను ఈ విషయము ఇక్కడి మస్జిద్ సిబ్బంది, నిర్వహాకుల లోపమును సూచించును. వారు అధికాధికముగా ఇస్తిగ్ఫార్ చేయవలెను. కొందరు ముస్లిములు స్పందనగా ఆనందపడుచున్నారు, సుబహానల్లాహ్ చదువుచున్నారు. సరే. నేడు వీరు ఎగతాళిగా, అల్లాహ్ తఆలా ప్రకోపమును ఉద్రేకింపజేయుటకు సుబహానల్లాహ్ చదువుచున్నారు. సరే చదవండి. ఇన్షాఅల్లాహ్ త్వరలోనే దీని కంటే మంచిగా, అందముగా నిర్మించి మేము నిజమైన సుబహానల్లాహ్ చదువుదుము. మాషాఅల్లాహ్ కూడ చదువుదుము. పరీక్షించుట అల్లాహ్ తఆలా సాంప్రదాయము. ఏ కారణము, ఎందుకు ఇదంతా సంభవించినదో ఇంకా స్పష్టము కాలేదు. ఇదేమైనా కుట్ర, మోసమైనచో, వీటి వలన జమాఅత్ అభివృద్ధి ఆగదు. కాని నిర్వహాకులు తమ బలహీనతలను గమనించి, వాటిని పరిశీలించి జాగ్రత్తగా యుండవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేసినప్పటి నుండే వారికి వ్యతిరేకంగా కుట్రలు, అగ్నిని రాజేసే పరంపర కొనసాగుచున్నది. కాని ఏమగుచున్నది, ఎటువంటి ఫలితము ఏర్పడుచున్నది. జమాఅత్ ప్రగతి మనకు ప్రతి చోట కనిపించుచున్నది. ఈ అగ్ని ఒక బాహ్య అగ్ని. మానవుని లోపలి అసూయ, కుట్ర మరొక అగ్ని. బాహ్యముగా మన మస్జిదునకు కలిసియున్న ఒక భాగములో అగ్ని సంభవించెను. ఇన్షాఅల్లాహ్ మన ఈ నష్టము పూరించబడును. అల్లాహ్ తఆలా శుభవార్తల నుండి కూడ భాగము పొందెదము ఇన్షాఅల్లాహ్. ఈ సహనము, దుఆ చల్లదనము, చల్లదన వేడిలో అల్లాహ్ తఆలా తీసుకొనును. ఈ

బాహ్య అగ్ని కూడ వ్యతిరేకుల ఈర్ష్య అగ్ని కూడ ఉప్పొంగుచున్నది. బాహ్య అగ్నిని రాజేసి కూడ అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యతిరేకులను కాల్చివేయుచున్నది. ఎమ్.టి.ఏ. వ్యవస్థ ఒక భాగమే కాక ఒక పెద్ద భాగము ఇక్కడే యున్నది. ఆ రోజు రాహె హుదా ప్రత్యక్ష్య ప్రసారముండెను. కార్యక్రమ సభ్యులు ఎమ్.టి.ఏ. స్టూడియో వరకు చేరలేము, అక్కడ ఏ పరిస్థితులు నెలకొని యున్నవో తెలియదు. అక్కడికి పోవచ్చునో లేదో. కనుక నేడు మనము గత రికార్డింగ్ ప్రసారము చేసి, ప్రత్యక్ష్య ప్రసారము చేయమని నిర్ణయించుకొంటిరి. నాకు తెలిసినప్పుడు మస్జిద్ ఫజల్ నుండి ప్రత్యక్ష్య ప్రసారమగునని నేను తెలిపితిని. ఇందులో అవరోధమేమి లేదు. ఇటువంటి నిర్ణయములు నన్ను అడగనిదే వారు స్వయముగా తీసుకోకూడదు. ఈ ప్రత్యక్ష్య ప్రసారము కొరకు ఇప్పుడేమి చేయాలని వారు నన్ను అడగవలసి యుండెను. ప్రత్యక్ష్య ప్రసారము చేయనిచో ఈ సంఘటన వలన మన వ్యవస్థ పూర్తిగా ఛిన్నాభిన్నమైదని అహ్మదీయులకే కాక మొత్తం ప్రపచానికి తెలిపినవారమగుదుము. వాస్తవానికి మన వ్యవస్థకు ఏమి కాలేదు. నష్టము వలన నిరాశకు గురై కూర్చొనుట, మన స్థానము వదిలి సంఘటనను తిలకించుచు నిలబడుట మన కార్యము కాదు. అక్కడికి వెళ్లి సాధ్యమైన ప్రతి పని చేయవలసి యుండెను. అనంతరం అల్లాహ్ తఆలాకు వదిలి వేయవలసియుండెను.

ఈ విషయముల వలన ఎన్నడు మనము భయపడలేదు, భయపడకూడదు. ఈ సంఘటన కూడ పరీక్ష అయినచో ఈ పరీక్ష నుండి కూడ విజయవంతముగా ముందుకెళ్లుతామని అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుచు, దుఆలు చేయుచు తన ఆచరణతో నిరూపించవలెను. ఈ నష్టము ఏ విధముగా సంభవించినను, ఎవరు చేసినను, మన అసమర్థత వలన జరిగినను, అజాగ్రత్త వలన అయినను లేదా అనుకోకుండా సంభవించినను అల్లాహ్ తఆలా కృపానుసారము దీనిని మరల అందమైన రీతిలో నిర్మించవలెను. ఇన్షాఅల్లాహ్. ఇందుకు విడిగా పిలుపు ఇవ్వవలసిన అవసరము లేదు. కాని జమాఅత్ సభ్యులు చెప్పకముందే స్వయముగా దీని కొరకు నగదు పంపడం మొదలు పెట్టిరి. పిల్లలు స్వయముగా చందా ఇవ్వడం ప్రారంభించిరి. చెప్పకుండానే పిల్లలు తమ గుల్లగురిగిల నుండి నగదు చెల్లించుచున్నారు. 7,8 సంIIల ఒక చిన్నారి తన తండ్రితో ఇట్లనెను. ఈ హాల్లలోకి వెళ్లి మేము భోజనము చేసేవారము, ఆడుకునేవారము, వేడుకలు నిర్వహించుకునేవారు. కనుక మనము కూడ దీనిని పునర్మించుటలో భాగస్వాములము కావలెను. కనుక నా దగ్గర ప్రోగైన నగదును నేను చెల్లింతును. అనంతరం తన గల్లగురిగి తీసుకొచ్చి ఇచ్చెను. ఇవి ఒక బాలిక భావములు. ఏ జాతి పిల్లలు ఇటువంటి సంకల్పము కలిగియుందురో, వారిని ఎవరు నిరాశపరచగలరు. ఈ సామాన్య నష్టములు ఏమి చేయగలవు.

గ్రంథాలయములో విధులు నిర్వహించుచున్న ఒక వ్యక్తికి బటయ ఏమి జరుగుచున్నదో తెలియలేదు. అల్లాహ్ తఆలా తన మహిమతో వారిని రక్షించెను. వారి కొరకు ఇది కూడ గొప్ప మహిమయే. కొన్ని క్షణముల ఆలస్యము వారిని కాల్చివేసి బూడిద చేసే అవకాశముండెను. అల్లాహ్ తఆలా ఎంతో కరుణించెను. ఈర్ష్యకుల ఈర్ష్య మరింత పెరుగును. కనుక దుఆల వైపు శ్రద్ధ వహించుము. ఈ క్రింది దుఆలు చదువుము.

رَبِّ كُلُّ شَيْءٍ خَادِمُكَ رَبِّ فَاحْفَظْنِي وَانْصُرْنِي

اَللّٰهُمَّ إِنَّا نَجْعَلُكَ فِي نُحُوْرِهِمْ وَنَعُوْذُبِكَ مِنْ شُرُوْرِهِمْ

رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَّفِي الْآخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ

ఈ సంఘటన మన అసమర్థత, బలహీనత వలన జరిగినచో అధికాధికముగా ఇస్థిఘ్ఫార్ చదువవలెను. మున్ముందు కూడ మన బాధ్యతలను సమర్థవంతముగా నిర్వహించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు

ప్రసాదించుగాక! ఈ బలహీనతలను దూరము చేయుగాక! ఇది పరీక్ష అయినచో అల్లాహ్ తఆలా దీని నుండి కూడ విజయవంతముగా ముందుకెళ్లుటకు అనుగ్రహించుగాక! తమ బహుమానములను గతము కంటే అధికముగా ప్రసాదించుగాక! శుభవార్తలు అందించు సహనశీలురలో మమ్ము చేర్చుగాక! గతము కంటే ఎక్కువ ప్రగతి మనము చూడువారమగుదుము గాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ గా॥ చౌధ్రి ముబష్షిర్ అహ్మద్ దర్వేష్ ఖాదియాన్, గా॥ ఖాలిద్ సలీమ్ అబ్బాస్ అబుల్ హాజి ఆఫ్ సీరియా, సీరియాలోనే అమరులైన మరో సోదరుని గురించి ప్రస్తావించుచు వారి సద్గుణములను, సేవలను వివరించి, పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

❀❀❀

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................